


పెన్ పవర్
ప్రకాశం

## చంద్రబాబు ప్రజలను

# మభ్య పెట్టవద్దు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 28**

అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామిలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామిలు అమలు చేయకుండా ఆకాశంలో విహరిస్తున్నాడని,2020 విజన్ మాదిరిగా 2047 అంటుపాతపాట పాడుతున్నాడని ,ప్రజలను మభ్యపెట్టవద్దని సిపీఐ జిల్లాకార్యదర్శి యం యల్ నారయణ అన్నారు .శుక్రవారం పూలసుబ్బయ్య భవనంలో జరిగిన సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ,రాష్ట్రం అప్పుల పాలయింది అని చంద్రబాబు నాయుడు తప్పుదోవ మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు 4 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తి అవుతుందని ,ఈ బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించి, రాబోయే బడ్జెట్లో మరో 2 వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మీరు ఇచ్చిన హామీ నేరవేర్చాలని అన్నారు. నిన్న బడ్జెట్లో 309 కోట్లు వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించి ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని అత్యంత దారుణంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు ఇవ్వని చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని మభ్యపెట్టడానికి, పోలవరం నుంచి బనకచర్ల పేరుతోటి 84 వేల కోట్లతో గోదావరి, కృష్ణ, పెన్నా అనుసందానం చేస్తానని చెప్పటం సిగ్గు చేటని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గమనించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తప్పా, ప్రజలను భ్రమలో ఉంచవద్దని అన్నారు. 2024, 2047 కు మధ్య లో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 45 లక్షల ఆదాయం వచ్చేటట్లు చేస్తానని చెప్పటం మోసపూరిత మాటలని అన్నారు. నేడు ఏం చేస్తారో చెప్పకుండా 2047 నాటికి ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని పరిస్థితుల్లో, భవిష్యవాణి చెప్పడం, ఏం చేస్తారో ప్రజలకు చెప్పకుండా ప్రజలను భ్రమల్లో మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. . మీరిచ్చిన బడ్జెట్ను పునః సమీక్షించి 2 వేల కోట్లు కేటాయించి 2026 నాటికి పూర్తి చేసి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వమని ఆయన కోరారు. చంద్రబాబీనాయుడు ఇచ్చిన హామీల భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సాగు భూమిలేని పేద రైతులకు భూపంపిణి చేయాలని, మార్కాపురంను జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు దేవెండ్ల శ్రీనివాస్ , సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, పి. తిరుమలయ్య, వై వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, షేక్ నూర్జహాన్, పి భూలక్ష్మీ, పి నాగేశ్వరరావు, వై తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రాచర్ల రైల్వే గేటు వల్ల ప్రజలకు ఇబ్బందులు

**శాశ్వత పరిష్కారం చేయాలి -అసలే డబుల్ లైన్, గూడ్స్ బండ్లు, రైళ్ల ట్రాఫిక్ తరచు గేటు పడుతుంది**

**ఇదిలావుండగా రైల్వే గేటుకు తరచు మరమ్మతులు -గంటలతరబడి గేటుమూత**

**రైల్వే గేటు సమస్య వాహన చోదకుల కు,ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**రైల్వే గేటు వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూపండి**

**బిజెపి నాయకులు గుమ్మారాముడు**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 28**

గిద్దలూరులో రాచర్ల రోడ్డు లో గల రైల్వే గేటు సమస్య గేటు ఆవలి వైపు నివాసముంటున్న ప్రజలకు, వాహన చోదకులకు ఒక పరీక్షగా మారింది.గిద్దలూరు- దొనకొండ మార్గంలో డబ్లింగ్ పనులు పూర్తయి , రైళ్ల, గుడ్స్ బండ్ల ట్రాఫిక్ బాగాపెరిగిది. దీంతో తరచూ రైల్వే గేటు అరగంటలో పలుమార్లు పడుతోంది. కాకుండా డబ్లింగ్ పనుల అనంతరం ఇక్కడ నూతన గేటును రైల్వేశాఖ ఏర్పాటు చేసింది, కానీ ఈ నూతన రైల్వే గేటు తరచు మరమత్తుల కు గురికావడం జరుగుతోంది. ఒక్కోసారి ఒకగేటు తెరుచుకుంటే, మరో గేటు తెరుచుకోదు, మరోసారి గెట్ విరిగిపోవటం జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వచ్చి మరమ్మతులు చేసే వరకు గంటల తరబడి ఎటు వాహనాలు, ఎటు ప్రజలు అటు ఉండి ఇబ్బందులు ఎదుకోవా ల్సిందే. గురువారం నాడు నాడు ఏకంగా రైల్వే గేటు విరిగి పోయింది సంబందిత అధికారులు వచ్చి మరమ్మతులు చేసేవరుకు అటు వాహనాలు అటువైపు ఇటు వైపు వాహనాలు ఇటు నిలిచి పోయి వాహన చోదకులు , ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. పట్టణానికి ఉత్తరం వైపు పట్టణం విస్తరించింది , కాలేజీలు , అనేక పాఠశాలలు, నివాస గృహాలు ఉన్నాయి, కాకుండా ఈమార్గం ద్వారా పలు పల్లెలకు వెళ్ళవలసి రావటంతో ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటుంది, స్కూలు బస్సులు, వివిధ వాహనాలు, గిద్దలూరు- కంభం , ఆకవీడు లకు ఆర్టీసీ బస్సులు ,అంబులెన్స్ లు ఈమార్గం ద్వారానే పాయనిచాలి. దీంతో రైల్వే గేటు ప్రయాణికులకు అటువైపు పట్టణ ప్రజలకు ప్రతిబంధకంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమాత్రం రైల్వే గేటు పడితే గంటల తరబడి వేచిచూడాల్సిందే. అదికూడా గేటు తెరుచుకుంటుందో లేదో అనుమానమే? ఎప్పుడు ఏ మరమత్తు వసుందో తెలీని పరిస్థితి. ఇలా మరమ్మతులకు రావటం ఎన్నోమార్లు జరిగి ఇబ్బందులు పడ్డ రోజులున్నాయి. గేటు పడి అంబులెన్స్ రావటానికి వీలులేక ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి, ఈ రాచర్ల , పాముల పల్లి రైల్వే గేట్ల విషయం పలుమార్లు ఆశాఖ ఉన్నతాధికారులకు , రాజకీయ నాయకులకు విన్నవించినా , ఫలితం శూన్యమైనదని, ఇది దశాబ్దాల కలయని, ఎన్నికల సమయంలో ఈ రైల్వే గేటుకు శాస్వితంగా పరిస్కారం చూపుతామని ఫ్లయివర్ వంతెన నిర్మాణ చేయిస్తామని ఎంపీలు హామీలు గుప్పిస్తారేగాని ఆచరణలో పెట్టటం లేదని బిజెపి నాయకులు గుమ్మారాముడు ఆరోపించారు. ఇప్పటికయినా రాజకీయనాయకులు, అధికారులు జోక్యం చేసుకొని రాచర్ల రైల్వే గేటు వల్ల ప్రజలకు , ప్రయాణికులకు, గేటు ఆవాలివైపువారికి ఇబ్బందులు లేకుండా శాస్విత పరిస్కారం చేయాలని గుమ్మారాముడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## కనిగిరి నియోజకవర్గంలో..

# వైసీపీకి బిగ్ షాక్

**త్వరలో టీడీపీలో చేరనున్న పామూరు మండల వైసీపీ నేత గంటా రమణయ్య ?**

**ఫలిస్తున్న టీడీపీ నేతల మంతనాలు**

**గంటా రమణయ్య చేరికపై అధిష్టానం నుంచి లైన్ క్లియర్**

**కొంతకాలంగా వైసీపీ నేతల తీరుపై అసంతృప్తితో ఉన్న గంటా**

**ఇక సైకిల్ ఎక్కడమే మంచిదనే నిర్ణయం**

**గంటా రాకను స్వాగతిస్తున్న టీడీపీ నేతలు**



**పామూరు పెన్ పవర్,మార్చి28:**

ఎన్నికలకు ఇంకా నాలుగు ఏళ్లు సమయం ఉన్నప్పటికీ కనిగిరి నియోజకవర్గంలో మాత్రం ఇప్పటినుంచే రాజకీయం మొదలైంది. వైసీపీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. పామూరు మండల వైసీపీ కీలక నేత, పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు గంటా రమణయ్య ఆ పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారాలను ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. కొన్ని విషయాలపై పార్టీ నేతలకు ఇది మంచి పద్దతి కాదని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారు. దీంతో ఆయనను పార్టీకి దూరంగా పెట్టినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇక వైసీపీలో ఉండకూడదని గంటా రమణయ్య నిర్ణయించుకున్నట్లు ఆయన మిత్రుల ద్వారా తెలిసిన సమాచారం. ఇప్పటికే ఆయనతో టీడీపీ నేతలు మంతనాలు జరిపి.

సైకిలెక్కించడానికి రంగం సిద్ధం చేశారు. కనిగిరి నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలే సూచనలు కనబడుతున్నాయి. పామూరు మండల కీలకనేత గంటా రమణయ్య త్వరలో టీడీపీలో చేరనున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే పార్టీ పెద్దలు ఆయనతో మంతనాలు జరిపినట్లు తెలిసింది. కొంతకాలంగా వైసీపీ నేతల తీరుపై తీవ్ర అసహనంతో ఉన్న గంటా రమణయ్య ఇక ఆ పార్టీలో ఉండి ప్రయోజనం లేదని ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. టీడీపీ నేతల నుంచి ఎన్ని ఆఫర్లు వచ్చినా అప్పట్లో ఆయన పార్టీ మారలేదు. మొదటి నుంచి వైసీపీ భావజాలంతో ఉన్న గంటా రమణయ్య కి కొంత కాలంగా పార్టీలో తగిన ప్రాధాన్యత దక్కడం లేదు. ఈ క్రమంలో ఆయన అనుచరులు కొంతకాలం పాటు వేచి చూద్దామని చెప్పడంతో ఓపిగ్గా ఉంటూ వస్తున్నారు.

**అంకితభావంగల నాయకుడు గంటా రమణయ్య.**

పామూరు మండలంలో ప్రముఖ వైసిపి నాయకుల్లో గంటా రమణయ్య ఒకరు. పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఎలాంటి పదవులు ఆశించలేదు. మండలంలో మంచి వ్యక్తిగా పేరున్న గంటా రమణయ్య లాంటి నాయకుడు పార్టీలోకి వస్తే పార్టీ మరింత బలోపేతమవుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కు చెప్పినట్లు సమాచారం. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేదా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు సమక్షంలో త్వరలో టీడీపీలో చేరడానికి గంటా రమణయ్య రంగం సిద్ధం చేసుకున్నట్లు మండలంలో చర్చ జరుగుతుంది. గంటా రమణయ్య కి పామూరు మండలంతో పాటు జిల్లాలో కూడా అనేక మంది నాయకులతో సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన టీడీపీలో చేరితే వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ అనే చెప్పాలి. ఇప్పటికిప్పుడు వైసీపీకి జరిగే నష్టం ఏమీ లేకపోయినా ఎన్నికల సమయానికి మాత్రం మండలంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగులుతుందని ప్రజలు అంటున్నారు. మరి ఈ పరిస్థితులను వైసీపీ ఏ విధంగా ఎదుర్కొంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## రాష్ట్ర బూత్ కమిటీ వింగ్

# జాయింట్ సెక్రటరీగా గంగిరెడ్డి



**కందుకూరు పెన్ పవర్, మార్చి 28:**

వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ బూత్ కమిటీ వింగ్ జాయింట్ సెక్రటరీగా గణేశం గంగిరెడ్డి నీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అవకాశం కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కి మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ లకు గంగిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ఉగాది కవి సమ్మేళనంలో జిల్లా కవులు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 28**

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులో జరిగిన ద్విశతాధిక జాతీయ కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు పాల్గొని తమ కవితలు వినిపించారు. వసంతాన్ని స్వాగతిస్తూ, చైత్రాన్ని పలకరిస్తూ... ఉగాది ప్రాశస్త్యాన్ని తెలియజేశారు తెలియజేశారు. వీరిని అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్, ఇతర ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కవి సమ్మేళనంలో జిల్లాకు చెందిన జాలాది మోహన్, మైనంపాటి సాయికుమార్, నెమ్మాని సీతారామ మూర్తి, నెమ్మాని హరిప్రియాదేవి, బంతికట్ల నాగేశ్వర్ రెడ్డి , మోడీ గర్నెపూడి యోబు, దేవరకొండ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు

## దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



**దొనకొండ మార్చి 28 పెన్ పవర్ :**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం 29 – 03 – 2025 దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటన వివరాలు

1 ఉదయం : 8.00 కి ముండ్లమూరు మండలం, ముండ్లమూరు టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు.

2 ఉదయం : 9.00 కి తాళ్లూరు మండలం, తాళ్లూరు టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరిస్తారు.

3 ఉదయం : 10.00 దర్శి మండలం, దర్శి పట్టణం గడియార స్థంభం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం మరియు నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకి పూలమాలు వేసి జెండా ఆవిష్కరిస్తారు.

4 ఉదయం: 10.30 తదుపరి దర్శి పట్టణం లోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ షెడ్ ని ప్రారంభిస్తారు

5 ఉదయం : 11.30 కి దొనకొండ మండలం, దొనకొండ టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరిస్తారు.

6 మధ్యాహ్నం : 12.30 కి కురిచేడు మండలం, కురిచేడు పట్టణం లో తెలుగుదేశం జెండాని ఆవిష్కరిస్తారు.

కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

## పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కోరుతూ ఏ బీ ఎం చర్చి సంఘం ర్యాలీ




**దొనకొండ మార్చి 28 పెన్ పవర్**

మండల కేంద్రంలో ఏ బీ ఎం చర్చి సంఘం పాస్టరు ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలంటూ దొనకొండ ఏ బీ ఎం చర్చ్ సంఘ సభ్యులు శాంతి యుత ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం తో పాటు కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాస్టర్ డి. ప్రభుదాస్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, యవనస్తులు స్త్రీలు పాలుగొనడం జరిగింది.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు

**దొనకొండ మార్చ్ 28 పెన్ పవర్**

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యాలు ప్రభుత్వం వారి ఏర్పాటు చేయడమైనది ఇందులో భాగంగా దొనకొండలో ఒంగోలు డూమా పిడి జి జోసెఫ్ కుమార్ మరియు ఈఓఆర్డి షేక్ ఆదామ్ షరీఫ్ ఏపీవో దేవయ్య ఆధ్వర్యంలో దొనకొండ లో సమావేశ హాల్ నందు సీసీలు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పంచ ప్రాధాన్యాలు రాబోయే 2025 26 సంవత్సరానికి మూడు నెలల్లో ఉపాధి హామీ పథకంలో గ్రామస్థాయిలో పంచ ప్రాధాన్యాలైన పశువుల నీటి తొట్టెల నిర్మాణం మరియు లక్ష్యం మేరకు ఫారం పండ్ల నిర్మాణం పూర్తి చేయుటలో పంట కాలువల పూడికతీయుట సాగునీటి చెరువులు పూడిక మరియు ఉపాధి హామీలో వేతనం రోజుకు 290 నుంచి 300 వరకు రూపాయలు తగ్గకుండా ఉండేలా చూడ్డానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు సమావేశంలో హాల్ నందు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు డూమా పిడి జి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ రైతు పొలాలలో పడిన వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సేద్యపు నీటి కుంటలోకి మళ్లించి నీటిని వాడుకునే



పంటలను సంరక్షించుకోవటమే ఫారం పాండు ముఖ్య ఉద్దేశమని గ్రామంలో రోజువారి పని కోరే కూలీలలో 15 నుంచి 20% వరకు ఫారం పాండ్ పని యందు నియమించాలంటూ ఇన్ లేట్ ఛానల్ వెడల్పును మూడు మీటర్ల నుండి రెండు మీటర్లకు తగ్గించి మరియు అవుట్ లెట్



పనులకు మెటీరియల్ పనులు లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని పలు అంశములపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో దేవయ్య, ఈ ఓ ఆర్ డి షేక్ ఆదం షరీఫ్, మరియు టిఏలు ఎఫ్ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుకుని ,ఆశించినట్లే గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి యాదవులను వరించింది యార్డ్ చైర్మన్ గా బైలడుగు బాలయ్య

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 28**

ఎట్టకేలకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అత్యధిక శాతం జనాభా కలిగిన బిసిను గుర్తించి బిసి యాదవ సామాజిక వర్గాన్ని వరించింది .మొదటి నుంచి మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి యాదవులకు కేటాయించాలని డిమాండ్ వినిపించింది. ఈ పదవి ని ఎందరో ఆశించారు, ఇందుకోసం పలువురు తమ రాజకీయ పలుకుబడి ని వినియోగించి , పలు సమావేశాలను కూడా నిర్వహించి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లారు, కానీ మొదటినుంచి యాదవ్ సామాజిక వర్గానికి ఈ పదవి కేటాయించాలనే ఎమ్మెల్యే దృష్టిలో ఉంది . ఆప్రకారమే కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకుని పార్టీ విజయానికి తనదయిన శైలిలో కృషి చేసిన లింగాపురం గ్రామానికి చెందిన బైలడుగు బాలయ్య సేవలను శాసభ్యులు అశోక్ రెడ్డి



గుర్తించి ఆపదవికి ఎంపికచేశారు. దీంతో పార్టీని నమ్ముకుని పార్టీ వైభవానికి కృషి చేసిన వ్యక్తి , అనుకున్నట్లే బిసి సామాజిక వర్గం , అయిన తన అనుంగు అనుచరుడు బైలడుగు బాలయ్యకు యార్డు చైర్మెన్ పదవికి సిఫార్సు చేశారు. దీంతో అందరూ అనుకున్నట్లే యాదవులు, తన అనుచరునికే పట్టం కట్టారు. బైలడుగు బాలయ్య మొటినుంచి తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకుని పార్టీకోసం పని చేశారు . గత ఇదేండ్ల కాలంలో వైకాపాను ఎదురొడ్డి పోరాటం సలిపారు. ప్రధానంగా అశోక్ రెడ్డి ముఖ్య అనుచరులుగా మేలుగుతూ వచ్చారు. దాంతో ఆయన విశ్వసనీయత ను పార్టీ గుర్తించిందనే చెప్పాలి. యార్డ్ చైర్మెన్ గా ఎంపిక అయిన బాలయ్య మాట్లాడుతూ తనకు అప్పగించిన చైర్మెన్ పదవికి వన్నె తెస్తానని , రైతుల కష్టాలను తెలుసుకొని వారికి సముచిత సేవాలందిస్తానన్నారు. తెలుగుదేశం నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయనున్నారు. తనకు ఈపదవి వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి చేపట్టబోయే బైలడుగు బాలయ్యను పలుఉరు బిసి నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన కొమరోలు ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ విద్యార్థులు

*ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించిన అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ.*

*రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి కి ఎంపికైన ఏడవ తరగతి చదువుతున్న భార్గవ శ్రీ.*

*పోటీలలో ప్రతిభ కనపరచి బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించి షీల్డ్ లను అందజేసిన ఎస్బిఎన్ఆర్ఎం హై స్కూల్ ప్రిన్సిపాల్ రేవతి, హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లేశ్వర్ రెడ్డి.*

*పాఠశాలకు లభించిన గుర్తింపును, విద్యార్థులు సాధించిన విజయాన్ని ఎస్బిఎన్ఆర్ఎం విద్యాసంస్థల మాజీ అధిపతి, మాజీ కరస్పాండెంట్ స్వర్గీయ బంధువుల నారాయణరెడ్డి కి అంకితం.*




**కొమరోలు పెన్ పవర్ మార్చి 28**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇటీవల నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు .ఆ పోటీలలో కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం హై స్కూల్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని కే భార్గవ శ్రీ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి కి ఎంపికైంది, అలాగే తొమ్మిదవ తరగతి విద్యార్థులు షేక్ యాస్మిన్, షేక్ ముస్కాన్ ,కే మానస ,8వ తరగతి విద్యార్థులు బి వర్షిని, ఏ సాత్విక విజేతలుగా నిలిచి స్పార్క్ బహుమతులు పొందారు. వారితోపాటు మరో 12 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులకు ఎంపికై బహుమతులను కైవసం చేసుకున్నారు. కాగా శుక్రవారం కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వై రేవతి, విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పై శిక్షణ ఇచ్చిన హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లేశ్వర్ రెడ్డి విజేతలకు షీల్డ్ లు అందజేసి అభినందించారు. ఆ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీలలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవడం హర్షనీయం, అభినందనీయమని అన్నారు .విద్య ,వైజ్ఞానిక ,క్రీడా తదితర విభాగాలలో కూడా తమ పాఠశాల విద్యార్థులు గత 15వ అత్యంత ప్రతిభ కనపరుస్తూ రాష్ట్ర జిల్లా స్థాయిలలో విజేతలుగా నిలుస్తూ పాఠశాలకు ,కొమరోలు పట్టణానికి ,వ్యక్తిగతంగా విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్నారని పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచి సాధించిన విజయాన్ని పాఠశాలకు సాధించి పెట్టిన గుర్తింపు ను ఎస్ బి ఎన్ ఆర్ ఎం విద్యాసంస్థల మాజీ అధిపతి, మాజీ కరస్పాండెంట్ స్వర్గీయ బంధుగుల నారాయణ రెడ్డి సార్ కు అంకితం ఇస్తున్నట్లుగా ప్రిన్సిపల్ రేవతి భావోద్వేగంతో విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. స్వర్గీయ బంధుగుల నారాయణరెడ్డి పేరు వినగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్మాస్టర్ బంధుగుల సుబ్బారెడ్డి, కమిటీ చైర్మన్ బంధుగుల వెంకట రెడ్డి తోపాటు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి ధ్యేయంగా అందరూ గట్టి కృషి చేయాలి

**జిల్లా డిఆర్ డి ఏ పి డి నారాయణ**





పొదిలి, పెన్ పవర్, మార్చి 28

మహిళా సాధికారికత, అభివృద్ధి ధ్యేయంగా అందరూ గట్టి కృషి చేయాలని జిల్లా వెలుగు డిఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ కోరారు శుక్రవారం నాడు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళిక సిబ్బంది శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ మహిళా సాధికారికతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వెలుగు సిబ్బంది మహిళల అభివృద్ధి కోసం గట్టి కృషి చేయాలని కోరారు మహిళలకు ప్రణాళిక బద్ధమైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కె గోపాలకృష్ణ, సీసీలు యు రాజయ్య, కే వెంకటరెడ్డి, ఎం దాసు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీసా బేగం, అకౌంటెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల పెన్షన్ల తనిఖీ ఇంటివద్దనే చేపట్టాలి



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 28**

వివిద శారీరక లోపాల కారణంగా వికలాంగులుగా గుర్తింపు పొందిన వారి పెన్షన్ల తనిఖీ కార్యక్రమం అధికారులు ఇంటి వద్దనే చేపట్టాలని, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ ను సాదరంగా స్వాగతిస్తున్నామని, వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పారదర్శంగా నిర్వహించి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. వైద్యశాఖ అధికారులతో పాటు, గ్రామీణాభివృద్ధి అధికారులు నడవలేని వికలాంగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని కోరారు. రెండు కాళ్లు చచ్చుబడిన నడవలేని స్దితిలో ఉన్నవారిని, వారిని వైద్యశాలకు రమ్మనడం తగదన్నారు. శారీరక దివ్యాంగులు మండే వేసవిలో తారు రోడ్లమీద దోగాడుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పూర్తిగా నడవలేని శారీరక వికలాంగులకు, అంధులకు వారి ఇళ్ళవద్ద లేదా గ్రామ సచివాలయాలలోనే పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించాలని కోరారు. లేని పక్షంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రాజయ్య హెచ్చరించారు.

# రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలి

## దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్






**పొదిలి, పెన్ పవర్, మార్చి 28**

రైతులు తాము సాగు చేసే పంటలను భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు పి బాలాజీ నాయక్ చెప్పారు శుక్రవారం నాడు మండలంలోని మాదాలవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో రైతులకు భూసార పరీక్షల పట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ డి ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగించడం ద్వారా, అధిక దిగుబడులు సాధించుకొని, తద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు భూసార పరీక్షల వల్ల పంట పొలాల్లోని లోపాలను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు అందుకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడడం ద్వారా వ్యవసాయపరంగా నష్టపోయే ప్రమాదం ఉండదని ఆయన చెప్పారు మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ మాట్లాడుతూ పొలాల్లో రైతులు పచ్చి రొట్టె ఎరువులు వేయడం వల్ల భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు అలాగే మట్టిలో కార్బన్ శాతం పెంచేందుకు విరివిగా సేంద్రియ ఎరువులు వాడాలని ఆయన సూచించారు మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందులు, సెనగల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవడం ద్వారా తమ పంట ఉత్పత్తులకు మద్దతు ధర పొందాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ కోరారు ప్రభుత్వపరంగా ఎటువంటి సాయం పొందాలన్నా, అందుకు రైతులు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు

# ముస్లిం ఒకఫు బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పొదిలిలో ముస్లింల ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్, మార్చి 28**

ముస్లింల ఒకఫు బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం నాడు పొదిలిలో ముస్లింలు ప్రదర్శన జరిపారు ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీల నాయకులు పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం పర్సనల్ లో జోక్యం చేసుకోవడం తగదని చెప్పారు ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసేందుకే కేంద్రంలోని ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని వారు ఆక్షేపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొని మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే చర్యలను మానుకోవాలని వారు కోరారు ప్రదర్శన అనంతరం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు ముస్లింలు చేరుకొని వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు

# స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణా తరగతులు

## ఏపీఎం లక్ష్మీనారాయణ





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 28**

చంద్రశేఖరపురం వెలుగు ఆఫీసులో స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులకు రుణ మరియు జీవనోపాదుల యాక్షన్ ప్లాను గురించి శిక్షణా తరగతులను ఏపీఎం లక్ష్మీనారాయణ శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా 2025-26 సంవత్సరం సంబంధించిన ప్రతి గ్రామ సంఘము నుండి 5గురు చొప్పున పదవ తరగతి ఆపై చదివిన వారిని సెలెక్ట్ చేసుకొని 27,28,29 తేదీలలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని అమలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రూపు సభ్యులు ఎన్ని లోన్స్, ఎంత అమౌంటు తీసుకున్నారు. అదేవిధంగా 2025-26 సంవత్సరమునకు గ్రూపు సభ్యులకు ఏ టైంలో ఏ లోను కావాలి ఎంత కావాలి అనేదానిపై సర్వే చేయటానికి ఈ మూడు రోజులు ఎన్యుమ రేటర్స్ కి శిక్షణ ఇవ్వటం జరిగిందని అలాగే 1-4-2025 నుండి 7-4-2025 లోపు మండలంలో 905 సంఘాలు మరియు సభ్యులకు ప్రణాళికపై కచ్చితముగా సర్వే నిర్వహించాలని ఏపీఎం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సీసీలు టి. కొండయ్య, డి. సుబ్రహ్మణ్యం,యం. నారాయణమ్మ, విఓఏ లు మరియు ఎన్యుమ రేటర్స్ పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఉపాధి కూలీలకు పని కల్పించాలి

## జాల అంజయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు




**పామూరు, పెన్ పవర్, మార్చి28**

జాతీయ ఉపాధి హామీ పనుల్లో రాజకీయానికి అతీతంగా కూలీలకు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాల అంజయ్య అన్నారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం బత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం కరువు ప్రాంతంగా మారిందని ఈ ప్రాంత ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో గత వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ఆ ప్రభుత్వం లాగే కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలని డిమాండ్ చేశారు. పనులు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికలకు ముందు వెలుగొండ ప్రాజెక్ట్ సాధించి వలసలను ఆపుతామని హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు గెలిచిన తర్వాత గుర్తుకు రాలేదని ఆరోపించారు. వెలుగొండ ప్రాజెక్టు వచ్చేంతవరకు ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీయాలని, యువత నాయకులను నిలదీసేందుకు చైతన్యవంతులు కావాలని కోరారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించి ప్రతి ఒక్కరికి పని కల్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడి వద్ద వారానికి వంద రూపాయలు వసూలు చేయడం పేద ప్రజలను మోసం చేయడం సరైనది కాదన్నారు. ఉన్నతాధికారులు వెంటనే విచారించి ఈ అక్రమాలు నాని కట్టాలని కోరారు. ఈ సమావేశంలో యాట వీరనారాయణ, ఎం రామయ్య, చల్ల వెంకటేశ్వర్లు, జయరావు, పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

## సీపీఎం డిమాండ్.





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 28:**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లూరు విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత, 9 నెలల కాలంలో రెండుసార్లు, 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయడం సరైనది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసిందని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి, జగన్ విధానాలను దుయ్య బట్టిందన్నారు. మరి ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఒప్పందాలను పాటిస్తూ, ప్రజలపై భారాలు వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. సేకి ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, దామా కృష్ణయ్య, సుంకర విజయలక్ష్మి, నేలటూరి తిరుపాలు, కొప్పోలు నారాయణ, ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ కే ఖాదర్బాషా, ఆర్.శ్రీనివాసులు, సామాజికవేత్త సవలం చెన్నయ్య, కే.మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదాని విద్యుత్ ఒప్పందాలు రద్దు అయ్యేంతవరకు పోరాటం తప్పదు

## సీపీఎం డిమాండ్




**పామూరు, పెన్ పవర్, మార్చి28.**

కూటమి ప్రభుత్వం ఆదానికి విద్యుత్ ఒప్పందాన్ని విరమించుకున్నంతవరకు పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే..మాలాద్రి హెచ్చరించారు. రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ఎస్.కె ఖాదర్ భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాలిద్దరూ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు, ట్రూ అఫ్ చార్జీలు, రద్దు చేయాలన్నారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మీద ట్రూ అఫ్ ఛార్జింలు పెంచి ప్రజల మీద 12వేలకోట్ల రూపాయలు బారాలు మోపారన్నారు. ఆధానితో విద్యుత్ ఒప్పందాలు20 సంవత్సరాలు పాటు ఒప్పందాన్నిస్మార్ట్ మీటర్లును ధ్వంసం చేయాలని పిలుపు ఇచ్చిన నేడు కూటమి ప్రభుత్వం ఆధాని ఒప్పందాలను అమలు చేయడంలో వైసిపి బాటలో టీడీపీ కూటమి ప్రభుత్వం నడుస్తోందని ఆరోపించారు. ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని.. ప్రజల పై వి ధ్యుత్ ,పన్నుల భారాలూ మోపుతూ.గత వైసిపి ప్రభుత్వం బాదుడే బాదుడు అని ప్రచారం చేసి నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల పై ధరలు ,పన్నులు ఛార్జీలు, భా దుడు ప్రారంభం అయిందన్నారు. ప్రజలు పనులు లేక పండిన మిరప, కంది, మినుము, శనగ, పోగాకు, జొన్న, వరి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతు ఇళ్లలోని ధాన్యాలు మగ్గుతున్నదన్నారు.వెంటనే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమంలోకి ప్రజలు రావాలని పిలుపునిచ్చారు.ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు, కే శంకర్, ఎస్ డి గౌస్ బాషా, %రీది% గులాం రసూల్, వెంకటేష్ , యాట వీరనారాయణ, కాసిం సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం ఏర్పాటు

## బేస్తవారిపేట ఎంపిడిఓ రంగనాయకులు



**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి28:**

మండల కేంద్రమైన బేస్తవారిపేట లోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ ఏ వి రంగనాయకులు తెలిపారు. గత సంవత్సర కాలముగా మండలములోని మూడు సచివాలయాలలో అధికారులు గతంలో ఏర్పాటు చేసినటువంటి ఆధార్ సెంటర్లు పని చేయకపోవడంతో మండలంలోని ప్రజలు కంభం మరియు గిద్దలూరు మండలాలకు వెళ్లి తీవ్ర వ్యయ ప్రయాసలకు గురవుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ ఓసూరారెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి సంబంధిత సామాగ్రిని అందజేయాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది. వెంటనే స్పందించిన అధికారులు ఆధార్ కి సంబంధించిన పరికరాలను సమకూర్చడం సమకూర్చారు. ఈ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడంతో మండలంలోని 19 పంచాయితీలోని గ్రామ ప్రజల సమస్య తీరినట్లు అయింది. ఆధార్ కేంద్రానికి వచ్చేటువంటివారు తమ ఆధార్ కు సెల్ నెంబర్ లింక్ అయినటువంటి సెల్ ఫోన్ ను తమవెంట తెచ్చుకోవాలని ఎంపీడీవో తెలిపారు.మరియు పేర్లు తప్పు ఉన్నచో సరి చేసుకోవాలని, వయసు తప్పు పడినచో మార్చుకోవచ్చని కొత్త ఆధార్ లను ఇక్కడ తీయించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రంగనాయకులు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్... కదిరి పార్థసారధి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 28**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రెటరీ %ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు.గురువారం రాత్రి కోవిలంపాడు గ్రామంలోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కదిరి పార్థసారథి పాల్గొన్నారు.ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ నమాజ్ చేసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి,ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణ రెడ్డి,వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,నున్నా నారాయణ, ఇరగని మాధవరావు,షేక్ సత్తార్,గోపి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.2,13,456/-



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి28**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపును శుక్రవారం ఉదయము 10.00 లకు శ్రీ భైరవేశ్వర స్వామి వారి దేవస్థానము కార్యనిర్వాహణాధికారి డి. వంశీకృష్ణ పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు గార్ల సమక్షంలో శ్రీ స్వామి వారి హుండి లెక్కింపు జరిగింది. తేది.27.02.25 నుండి తేది.28.03.25 వరకు అనగా ముప్పై రోజులకు గాను మెయిన్ హుండిల ద్వారా రూ.1,95,010/- లు, అన్నదానము హుండీల ద్వారా రూ.18,446/- లు మొత్తంగా రూ.2,13,456/- లు ఆదాయము వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమములో కొమ్మినేని వెంకటరావు, ఆలయ అర్చకులు, గ్రామస్తులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులు దృష్టి సారించాలి

**బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ**



**బెస్తవారిపేట,పెన్ పవర్ మార్చి 28:**
రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేస్తున్నటువంటి పంటలను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే విధంగా దృష్టి సారించాలని బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెరిసి అన్నారు.శుక్రవారం గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని బేస్తవారిపేట మండలం లోని కోనపల్లి, గలిజేరుగుల్ల ఆర్ఎస్ కె ల, విఏఏలు, వెలుగు సీసీలు,వెలుగు ఏపిఎ, ఎంఎస్ఓవీలు వివోఏలు ప్రకృతి వ్యవసాయ రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బేస్తవారిపేటలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ జక్కం మెర్సి మాట్లాడుతూ గ్రామాలలోని రైతులు రసాయన ఎరువులు మరియు పురుగు మందులు ఉపయోగించడం వలన రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ ఇబ్బందులు తొలగిపోవాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలి ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చు అలాగే ఆరోగ్యం కాపాడుకోవచ్చు భూమి,ఆరోగ్యం, కాలుష్యం నివారణ చేయవచ్చు అని కావున ప్రతి ఒక్క రైతు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో పాల్గొని వారి యొక్క పేర్లు నమోదు చేయించుకొని అందరూ ప్రకృతి వ్యవసాయం చేసేలాగా ముందుకు రావాలని మండల ఏవో జక్కం మెర్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివో వెలుగొండయ్య, ట్రైనర్ మాదిరెడ్డి గలిజేరు గుల్ల, కోనపల్లి గ్రామానికి చెందిన రైతులు మరియు విఏఎ లు పాల్గొన్నారు.

## కోవిలంపాడు గ్రామ ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**శీలం రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 28**
గంగమ్మ తల్లి మొక్కుబడులు పొంగళ్ళు నిర్వహించిన సందర్భంగా కోవిలంపాడు గ్రామ ప్రజలకు శీలం రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కోవిలంపాడు ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, నాయుడు లక్ష్మీనారాయణ, కోవిలంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, అమడసాని కేశవరెడ్డి, దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి, సోడా ఆదినారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**హాజరైన కోవిలంపాడు ముస్లిమ్ సోదరులు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 28**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం అమరావతి మైదానం లో ప్రత్యక ఇఫ్తార్ విందును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి భారిగా ముస్లిం సోదరులు హాజరు అయ్యారు .ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు ఇఫ్తార్ తో ఉపవాస దీక్షను ముగించారు.ఎమ్మెల్యే %ఈజీ% ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యక ప్రార్థనలు చేసారు.అనంతరం ఈ సందర్బంగా ఎమ్మెల్యే %ఈజీ% ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం భక్తి సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అందరికి శాంతి సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో సి యస్ పురం మండలం లోని కోవిలంపాడు గ్రామం నుండి ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ,టీడీపీ గ్రామా పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ ,షేక్ రుసుము అహమ్మద్ బాషా ,రుసుము ఖాజావలి ,షేక్ మహబూబ్ బాషా ,షేక్ రసూల్ ,షేక్ ఖలీల్ ,రుసుము సన్నీ మరియు ముస్లిం సోదరులు పాల్గున్నారు.

# అవయవ దానంచేయండి

## కలకాలం అందరిలో జీవించండి

**తమకోసం తాము బ్రతకడం జీవితం.... తాము లేకపోయినా ఇతరులతో జీవించి ఉండడం శాశ్వితం. మట్టిలో కలవడం కంటే, కాలడం కంటే ఇతరులకు ప్రాణదానం చేయడం వెల కట్టలేనిది. ప్రతి వారిలో అవయవదానం పై అవగాహన కల్పిద్దాం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...**



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 28**
ఇటీవల తరచుగా అవయవ దానం గురించి వార్తలు వింటున్నాం.మరణించిన ప్రతి వ్యక్తి దహనమో.,లేక ఖననమో చేయడం చేస్తుంటాము. ఇది తరతరాలుగా మన సంప్రదాయం. అయితే ఇప్పుడున్న కాలంలో కొద్దిగా మార్పు వచ్చింది. అత్యవసర సమయాల్లో అవయవాలు దానం అన్నింటికన్న గొప్పదని భావిస్తున్నారు.ఒక్కరిగా పుట్టి పదిమందిలో బతికి ఒంటరిగానే పోతాము.. జీవితమంటే ఇదే. అన్నది పాత కాలం నాటి మాట అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు జనవిజ్ఞాన వేదిక లో శుక్రవారం అవయవ దానమై జరిగిన ఇష్టాగోష్ఠిలో పాల్గొని మాట్లాడారు ఒంటరిగానే పుట్టాము.. దీర్ఘాయుష్షుతో పది మందిలో బతుకుతాం.. మాకు మరణం లేదు.. మా కళ్లు చూస్తున్నాయి... మా గుండె కొట్టుకుంటుంది.. కాలేయం పని చేస్తోంది. ఊపిరితిత్తులు పని చేస్తున్నాయి.. ఇవీ శరీర అవయదాతలు నిరూపిస్తున్న సత్యాలన్నారు ప్రస్తుతం మన దేశంలో చాలా మందికి రక్తదానం గురించి, నేత్రదానం గురించి మాత్రమే తెలిసి ఉంటుందని. కానీ అతి తక్కువ మందికి మాత్రమే వీటిపై సరైన అవగాహన ఉందన్నారు. వీటికి మించిన దానమే అవయవదానమన్నారు. ఒకప్పుడు అన్నిదానాలకన్నా అన్నదానం మిన్న.. అనేవారని. కానీ ఇప్పుడు కాలం మారిందన్నారు. అన్నదానానికి మించిన దానం మరొకటి ఉందని గుర్తించు కోవాలన్నారు. అదే అవయవదానం అన్నారు . ఇదంతా అత్యధునిక వైద్యం వల్ల మాత్రమే సాధ్యమయ్యే పనన్నారు. ఇప్పుడిప్పుడు కొందరు అవయవదానం చేయడానికి ముందుకొస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తులకు అవయవ దాతలనుండి తీసుకున్న అవయవాలను అమర్చి వారి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ఒక విధంగా చెప్పాలంటే మరణించిన వ్యక్తి జీవితం అక్కడితోఆగలేదని.మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడన్నారు.కేవలం అవయవదాన మార్పిడి వల్లనే ఎంతో మంది ప్రాణాలను కాపాడటం సాధ్యమని వైద్యులు చెబుతున్నారన్నారు. కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియో, సిరలు ఇలా ఎన్నో అవయవాలను దాతలనుండి మార్పిడిచేయవచ్చునన్నారు .బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే వారి అవయవాలను ఇతరులకు అమర్చవచ్చునన్నారు. అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. దురదృష్టవశాత్తు ఈ అవయవదాన మార్పిడి సంబంధించి అనేక అపోహాలు, గందరగోళం కారణంగా దాతల సంఖ్య తక్కువ అవుతోందన్నారు.ఒక్కదాతతో 8 మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకుపైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలుస్తుందన్నారు.ఆధునిక వైద్యం ద్వారా ఓ వ్యక్తి శరీర భాగాలను ఇతరులకు అమరిస్తే వారి ప్రాణాన్ని, జీవితాన్ని నిలబెట్టే ఒక అద్భుతమైన అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. అవయవదానంపై ప్రజల్లో ఇంకా చైతన్యం పెరగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దేశంలో అవయవదాన మార్పిడిపై ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, కొంత మంది అభ్యుదయవాదులు మాత్రమే అవయవాలను దానం చేసేందుకుముందుకొస్తుంటారని. రాష్ట్రాల్లో జీవన్‌ధాన్ సంస్థలు ఉన్నా.. అది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. ఫలితంగా ఈ అవయవ దానాలపై అవగాహన కొరవడిందన్నారు. మున్ముందు అవయవదానాలు, వాటి మార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు, అప్పుడు అవయవదానం చేసేందుకు ముందుకొస్తుంటారని పలువురు అభిప్రాయ పడుతున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చునన్నారు. క్యాన్సర్ రోగులు సైతం కార్నియాను దానం చేయొచ్చునని. మన భారతదేశంలో సుమారు లక్షన్నర మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కిడ్నీల కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ వారిలో కేవలం 3 వేల మంది మాత్రమే కిడ్నీ దాతలు దొరుకుతున్నారని. దీంతో దాదాపు 90 శాతం మంది దాతల్లేక పాడైన అవయవాలతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 25 వేల మంది కాలేయ మార్పిడి చేయించుకోవాల్సి ఉండగా వారికి 800 మంది మాత్రమే కాలేయ దాతలు దొరుకుతున్నారని. ఇలాంటి వారందరినీ కాపాడటం కోసం, వారి కొత్త జీవితాన్ని ఇవ్వటం కోసం మనం మన అవయవ దానాలు చేయాలని పేర్కొన్నారు. మనం తుదిశ్వాస విడిచాకే మన శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కాబట్టి మనం చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తోందని. ఇందుకోసం మనం బతికున్నప్పుడే ఆర్గాన్ డోనర్ కింద పేరు నమోదు చేయించుకోవడాని ముందుకు రావాలని, మన శిథిల శరీరాన్ని పలువురుకు జీవితం కలిగించుటకు ఉపయోగ పడేలా దానం చేయాలని అందరికీ అవగాహన కల్పిద్దాం అని స్వరూపరెడ్డి పిలుపునిచ్చారు.



## విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల

# దోపిడీని విరమించుకోవాలి




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 28**
ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులను దోపిడీ చేయడం విరమించుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ తిరుపతి రెడ్డి అన్నారు. విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలను ఎత్తివేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టుగా ఆడుతూ ప్రజలు, రైతులపై విద్యుత్ బారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తాము వినియోగించుకున్న విద్యుత్తుకు వచ్చే బిల్లు కంటే రెట్టింపుగా ట్రూ ఆఫ్ చార్జీలు ఉంటున్నాయన్నారు. విద్యుత్తు వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం సరికాదని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును విరమించుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అవలంబిస్తూ వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఈ భారాన్ని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భరించినా, దీని కారణంగా భవిష్యత్తులో రైతులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రస్తుత రాష్ట్ర మంత్రి లోకేష్ తీవ్రంగా వ్యతిరేకించారని, ప్రస్తుతం టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతంగా సాగిస్తున్నారన్నారు. రైతులకు ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి నరసింహులు, జిలకర వెంకటనారాయణ, బొజ్జ ఏడుకొండలు, రాగి పెద్దయ్య, చెన్నయ్య, పోలా అన్నయ్య, ఇర్ల మోహన్, సవరం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 28**
నంద్యాల ఇండస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ భాషా (పెద్ద బాషా) ను శుక్రవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిని గురించి సంబంధిత వైద్యుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు సూచించారు. ఎమ్మెల్యే పాటు దప్పిలి రంగారెడ్డి, పలువురు నాయకులు పాల్గొని పెద్ద భాషను పరామర్శించారు.

## పదవ తరగతి సోషల్ స్టడీస్

# పరీక్ష ఏప్రిల్ 1కి వాయిదా

**ఈనెల 31వ తేదీన జరగవలసిన సోషల్ స్టడీస్ పరీక్ష -31వ తేదీ రంజాన్ పర్వదిన సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సెలవు.**

**శుక్రవారం కొమరోలు నిర్వహించిన బయాలజికల్ సైన్స్ పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు - కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ప్రకటన.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 28**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోషల్ స్టడీస్ ప్రశ్న పత్రం పరీక్షను ఏప్రిల్ ఒకటికి వాయిదా వేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని కొమరోలు మండల విద్యాశాఖాధికారి 2 బొర్రా వెంకటరత్నం ప్రకటించారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గతంలో ప్రభుత్వం ప్రకటించిన టైం టేబుల్ ప్రకారం సోషల్ స్టడీస్ పరీక్ష ఈనెల 31వ తేదీన జరగవలసి ఉన్నదని ఆయన తెలిపారు. అయితే ఈ నెల 31వ తేదీన రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఆరోజును సెలవుదినంగా ప్రకటించిందని చెప్పారు. అందువల్ల ఈనెల 31వ తేదీ జరగవలసిన సోషల్ స్టడీస్ పరీక్షను ఏప్రిల్ 1వ తేదీకి వాయిదా వేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు వెలువడించిందని ,ప్రభుత్వం మార్పు చేసిన విధంగా ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించే సోషల్ స్టడీస్ పరీక్షకు హాజరై పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులను కోరారు.



కాగా శుక్రవారం కొమరోలు లోని మూడు పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన బయాలజికల్ సైన్స్ పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని ,మూడు కేంద్రాలలో 447 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా, 445 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి 175 మంది విద్యార్థులను కేటాయించగా , శుక్రవారం నిర్వహించిన బయాలజికల్ సైన్స్ పరీక్షకు 174 విద్యార్థులు హాజరయ్యారని ,ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడని ఆయన చెప్పారు. సర్వైట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 172 మంది విద్యార్థులను కేటాయించగా బయాలజికల్ సైన్స్ పరీక్షకు అందరు విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారన్నారు .నరేష్ రెడ్డి హై స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వంద మంది విద్యార్థులను కేటాయించగా వారిలో ఒక విద్యార్థి గైర్హాజర్ అయ్యాడని ,మిగిలిన 99 మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాశారని ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు.

# యువత ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి,28:**

యువత ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ కోరారు. శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతిభావంతులైన యువతీ, యువకులకు ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వారంతా అద్భుతంగా రాణించి ఆయా కంపెనీల ఉన్నతికి తమవంతు పాత్ర పోషిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇకనుంచి క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించనుందని తెలిపారు. యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అందిపుచ్చుకునే యువత ముందుకు సాగాలని కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే మెగా జాబ్ మేళా నిర్వహించి పెద్ద సంఖ్యలో యువతీ యువకులకు హైదరాబాద్ బెంగళూరు చెన్నై తదితర నగరాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజనాల అంకారావు మాట్లాడుతూ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్యావంతులైన యువతీ, యువకులు ప్రభుత్వ ప్రోత్సాహం అందిపుచ్చుకుని పురోగమించాలని కోరారు. ఈ సందర్భంగా ముత్తూట్, కే ఎల్ టెక్నికల్ సర్వీసెస్ కంపెనీలు 120 ఉద్యోగాల కల్పనకు జాబ్ మేళా నిర్వహించాయి. కార్యక్రమంలో ఏ.పీ.ఎస్.ఎస్.డీ.సీ ఇంచార్జి ముత్యాల వెంకటేశ్వరరావు, కో-ఆర్డినేటర్ జీ.పృథ్వీజ, ఆర్.ప్రశాంత్ పాల్గొన్నారు.

# పెందుర్రు గ్రామంలో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి 5వ వార్షికోత్సవ వేడుకలు..!

**భక్తులకు మహా అన్నదానం, స్వామి సేవలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 28:**

బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామంలో స్వయంబువుగా వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి 5 వ వార్షికోత్సవ వేడుకలు మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం వక్కపాటి అంజిబాబు, మాధురి దంపతులు వారి చిన్నారులు ప్రియ రంజని, కీర్తి ప్రియ లతో కలిసి అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం కూడా జరిగింది. శ్రీమాన్ అసూరి రంగనాధ చార్యుల ( చిన్నారి స్వామి ) ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమం, హోమం నిర్వహించారు. అలాగే శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ప్రాముఖ్యత ఆయన్ని పూజించడం వలన కలిగే అద్భుతమైన ఫలితాలు వివరించారు.

# కృష్ణాజిల్లాలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ల నియామకం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి 28:**

కృష్ణాజిల్లాలో 4 మార్కెట్ యార్డుల ఛైర్మన్లను ప్రభుత్వం శుక్రవారం నియమించింది. గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు ఛైర్మన్ పొట్లూరి రవి కుమార్ (టీడీపీ), కంకిపాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అన్నే ధనరామ కోటేశ్వరరావు (టీడీపీ), ఘంటసాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట కనకదుర్గ (జనసేన), మొవ్వ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య (బీజేపీ) నియమితులయ్యారు.



# అన్ని బంధాలలో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైనది.

## దైవజనులు బేరెకా కిరణ్ పాల్..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం,మార్చి 28:**

మానవ జీవితంలో అన్ని బంధాల కంటే భార్యాభర్తలు ఎంతో పవిత్రమైన బంధం అని దానిని కాపాడుకోవడానికి ఎంతో స్వచ్ఛత అవసరమని దైవజనులు కిరణ్ పాల్ అన్నారు. మచిలీపట్నం జలాల్ పేట కరుణామయ మినిస్ట్రీస్ పదవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కిరణ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేటి సమాజంలో మానవ విలువలు తగ్గిపోతున్నాయని బంధాలు తెగిపోతున్నాయని ఇది సమాజానికి మంచిది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర హృదయాన్ని నేర్పరచుకోవాలని తోటి వారిని ప్రేమించాలని పేదవారిని ఆదుకోవాలని అన్నారు. బైబిల్ కురాన్ భగవద్గీత సారాంశం ఒకటేనని కిరణ్ పాల్ అన్నారు. ఈ సందర్భంగా బైబిల్ లోని పలు అంశాలను ఆయన ఆహుతులకు చదివి వినిపించారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ బైబిల్ లో వివాహం యొక్క పవిత్రతను చాలా చక్కగా వివరించడం జరిగిందని అన్నారు. వివాహం అన్నిటికంటే ఘనమైనది అన్న బైబిల్ సూక్తి అక్షర సత్యం అని బాలాజీ అన్నారు కానీ నేను మారుతున్న పరిస్థితులలో ఎక్కువ కుటుంబాలలో మనస్ఫతులు రావటం విడాకులకు దారి తీయడం బాధాకరమని అన్నారు. పవిత్ర రంజాన్ ఉగాది రోజులలో కరుణామయ మినిస్ట్రీస్ పదో వార్షికోత్సవం జరగటం సర్వం మతాల సౌభ్రతత్వానికి నిదర్శనం అన్నారు. కరుణామయ మినిస్ట్రీస్ గత పది సంవత్సరాల్లో అనేకమంది పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ మంచి స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా పదో వార్షికోత్సవం కేక్ ని కరుణమయ మినిస్ట్రీస్ నిర్వాహకులు దైవజనులు మువ్వలపాల్ కిరణ్ పాల్, బెరాకా



కిరణ్ పాల్,లంకిశెట్టి బాలాజీ ఫాదర్ డేనియల్ తెనాలి నుండి వచ్చిన విజయ్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాశీస్సులు తెలియజేశారు. అనంతరం చర్చిలో క్రీస్తును స్తుతిస్తూ పలు దైవ గీతాలు ఆలపించారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

# జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి,28 :**

జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి ఛాంబర్ లో జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావుతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి సమాజం నేటి యువతపై ఆధారపడి ఉందని, అటువంటి యువత మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని అర్ధాంతరంగా ముగించుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల విక్రయంపై గట్టి నిఘా ఉంచి దానిని నివారించేందుకు కృషి చేయాలన్నారు. సాధారణ మందుల అంగళ్లలో మత్తుపదార్థాల విక్రయం జరగకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. విద్యార్థుల నడవడిక పైన కూడా ప్రత్యేక దృష్టి సారించి గమనించాలన్నారు. ఆటోమొబైల్ దుకాణాలు, సైకిల్ షాపులలో మత్తును కలిగించే పంచరు వేసే సొల్యూషన్ వంటి ట్యూబ్లను పిల్లలకు విక్రయించకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి సిహెచ్ రాజా, డీఈవో పివిజె రామారావు , ఆర్డీవో స్వాతి, డీఎంహెచ్వో డాక్టర్ శర్మిష్టా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రంలో సచివాలయ ఉద్యోగులకు అవమానం..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 28:**

పెడన జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి పరీక్షల విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులను అదే పాఠశాల అటెండర్ రత్నకుమారి అవమానించారు. “మీకు టీలు ఇవ్వడమే ఎక్కువ, కూర్చోవడానికి కుర్చీలు కూడా వేయను” అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీశాయి. ఈ సంఘటనపై పెడన (అర్బన్) కమిటీ తీవ్రంగా స్పందించింది. కమిటీ ప్రతినిధులు పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరరావును కలిసి జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై హెడ్మాస్టర్ స్పందిస్తూ, ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే, రేపటిలోగా అటెండర్పై చర్యలు తీసుకోకపోతే తమ సంఘం ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తుందని కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పిచ్చుక సతీష్ ,పెడన



(అర్బన్)– జి ఎస్ డబ్ల్యూ ఎస్,కమిటీ అధ్యక్షులు,కమిటీ నాయకులు, పురపాలక సంఘ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొదిలిలో రౌడీషీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్





**పొదిలి, పెన్ పవర్, మార్చి 28**

పొదిలిలో శుక్రవారం నాడు రౌడీషీటర్లకు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర ప్రవర్తన కలిగిన వారు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు అలాకాకుండా ఎటువంటి నేరాలకు పాల్పడిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే నేర ప్రవర్తన కలిగిన వారి వేలి ముద్రలను ఎస్ఐ వేమన తీసుకొని డేటా బేస్ లో నిక్షిప్తం చేశారు.

# ఇండియన్ బ్యాంకు మచిలీపట్నం శాఖను ప్రారంభించిన జిల్లా - కలెక్టర్ డీకే బాలాజీ..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి 28**


ఇండియన్ బ్యాంక్ చిలకలపూడి శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఇండియన్ బ్యాంక్ చిలకలపూడి శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ జోనల్ మేనేజర్ రాజేష్,డిప్యూటీ జోనల్ మేనేజర్ రామారావు,ఎల్డిఎం రవీంద్ర, రెడ్డి,చిలకలపూడి బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లించండి... అభివృద్ధికి సహకరించండి

**పన్ను చెల్లింపుకు ప్రత్యేక కౌంటర్లు**

**సెలవు దినాల్లోనూ పన్నులు చెల్లించే ఏర్పాట్లు**

**మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 28 :**

చిలకలూరిపేట: ఈ నెల 31వ తేదీలోగా బకాయి ఉన్న ఆస్తిపన్ను, నీటి పన్ను, ఇతర పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చెప్పారు. శుక్రవార ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపులు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించటానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30,31 తేదీల్లో కూడా పన్నుల చెల్లింపు కౌంటర్లు పనిచేసేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆన్లైన్లో, పురమిత్ర యాప్ ద్వారా, సచివాలయాల ద్వారా పన్నులు చెల్లించవచ్చని సూచించారు.

# కందుకూరు పోలీస్ స్టేషన్‌కు నక్షత్ర కాలేజ్, సిద్ధార్థ స్కూల్ విరాళం





**కందుకూరు పెన్ పవర్, మార్చి 28**

పట్టణ ప్రజల భద్రతా చర్యలలో భాగంగా మరియు కాలేజ్ పరిసర ప్రాంతాలలో విద్యార్థినిల భద్రత వారి బాధ్యతగా భావించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు నక్షత్ర కాలేజ్ కరస్పాండెంట్ శ్రీనివాసులు రూ.18,000 సిద్ధార్థ స్కూలు కరస్పాండెంట్ రామారావు రూ. 12,000/-లు కందుకూరు పోలీస్ స్టేషన్‌కు విరాళంగా అందజేసారు. సీసీ కెమెరాలు పోలీస్ విభాగానికి ఉపయోగపడటమే కాకుండా, ప్రజలకు మరింత భద్రతను అందించేలా ఉంటాయి. భవిష్యత్తులో కూడా మేము సమాజానికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.

# మాలకొండ హుండీ ఆదాయం రూ 82,44,463





**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 28**

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థాన హుండీ లెక్కింపు శుక్రవారం కొండపై కల్యాణ మండపంలో కందుకూరు గ్రూప్ 2 దేవాలయాల కార్యనిర్వాహణాధికారి వివిఎల్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ లెక్కింపు ద్వారా 14 శనివారాలకు గాను రూ .82,44,463 ఆదాయం వచ్చింది . అలాగే స్వామి వారికి భక్తులు నుంచి బంగారం 178 గ్రాములు , వెండి 001 -005- గ్రాములు, ఫారిన్ కరెన్సీ యుఎస్ డాలర్స్ 56, యుఏఈ ధీరమ్స్ 200, ఓమాన్ భైసా 700, ఓమాన్ రియాల్ 8 , ఇంగ్లాండ్ పౌండ్స్ 20 , నేపాల్ 50 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు తెలిపారు.

# పొదిలిలో రౌడీషీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

**పొదిలి, పెన్ పవర్, మార్చి 28**

పొదిలిలో శుక్రవారం నాడు రౌడీషీటర్లకు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర ప్రవర్తన కలిగిన వారు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు అలాకాకుండా ఎటువంటి నేరాలకు పాల్పడిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే నేర ప్రవర్తన కలిగిన వారి వేలి ముద్రలను ఎస్ఐ వేమన తీసుకొని డేటా బేస్ లో నిక్షిప్తం చేశారు.

# టిఆర్ఆర్ డిగ్రీలో ఘనంగా వార్షికోత్సవం

**కందుకూరు పెన్ పవర్, మార్చి 28**

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు శుక్రవారం కళాశాల వార్షికోత్సవం ఎంతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన తర్వాత నిర్వహించిన మొట్టమొదటి వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. కళాశాలలో అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు, ఏ కళాశాలలో కూడా లేనటువంటి ఆస్థాపన సౌకర్యాలు, విద్యార్థినీ విద్యార్థుల్ని ఉద్యోగార్దులుగా తయారు చేసే ప్రక్రియ తమ సొంతమని తెలియజేశారు. అనేకమంది దాతలు కళాశాల అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందించారని వారందరికీ ఈ సందర్భంగా శిరస్సు వంచి నమస్సుమాంజలులు తెలియజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానానికి ఎదగడానికి అనుకూలమైన విద్యావాతరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల అలుమ్ని అసోసియేషన్ చైర్మన్, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఈ కళాశాల అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రంలోనే నంబర్ వన్ కళాశాలగా తయారు కావడం ఎంతో సంతోషమని తెలిపారు. దీనికి కృషి చేసిన దాతలు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు మరియు విద్యార్థుల విద్యార్థుల్ని అభినందించారు. తాను కళాశాలకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నానని, దానిని



భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలియజేస్తూ, విద్యార్థినీ విద్యార్థులు మరింత మెరుగైన కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా వి వై కోటారెడ్డి మెమోరియల్ బంగారు పతకాలు సాధించిన ఎస్కే. ఉజ్మా, వై. స్నేహ, ఎం.రమణి లను కళాశాల అధ్యాపక బృందంతో పాటు ఆయన కూడా అభినందించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జేసుదాస్ మాట్లాడుతూ ఈ కళాశాల మరింత అభివృద్ధి చెందాలని కోరారు. జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఓ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల పట్ల ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, తమ కళాశాల వైపు నుంచి డిగ్రీ కళాశాలకు



అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ కే సుజాత, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ కె వి పద్మావతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సభానంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో ప్రపంచ ప్రఖ్యాత నాటక కర్త విలియం షేక్స్పియర్ రచించిన 'హామ్లెట్' నాటక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బహుమతులు సాధించిన, మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందర్నీ ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

# ఆక్వా కల్చర్ విద్యార్థులను అభినందించిన ఏకేయూ ఉన్నతాధికారులు

## – వి.సి,ఇతర వక్తల ప్రసంగాలకు ముగ్ధులమయ్యామంటున్న విద్యార్థులు



**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం మార్చి 28:**

విక్రమ సింహపురి యూనివర్సిటీ నందు డిపార్టుమెంటు ఆఫ్ మెరైన్ బయాలజీ ఆద్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సెమినార్ కు హాజరై తమ ప్రసంగాల ద్వారా అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఆక్వా కల్చర్ డిపార్టుమెంటు విద్యార్థులను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఏ.కే.యూ విసి ప్రొఫెసర్ మూర్తి సూచనల మేరకు, రిజిస్ట్రార్, ఆక్వా కల్చర్ విభాగం హెచ్.ఓ.డి ప్రొఫెసర్ హరిబాబు, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు తదితరుల సహకారంతో విద్యార్థులు ఈ సెమినార్ కు హాజరై తమ పరిశోధక పత్రాలను సమర్పించారు. ఈ అంతర్జాతీయ సెమినార్ నందు ప్రపంచం గర్వించ దగిన అంతర్జాతీయ స్థాయి భౌతిక శాస్త్రం శాస్త్రవేత్తలలో ఒకరైన వి.ఎస్.యూ ఉప కులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, దేశ,విదేశాలకు చెందిన అనేక మంది వక్తలు ఇచ్చిన ప్రసంగాలు తమకు ఎంతో పరిజ్ఞానాన్ని అందించాయని, ఆక్వా కల్చర్ రంగంలో పలు అంశాల మీద ఉపన్యాసకులు ఇచ్చిన ప్రసంగాలు, సుదీర్ఘ ఉపన్యాసాలను విని తాము ఎంతగానో ఆనందించడం జరిగిందని విద్యార్థులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఏర్పడి కేవలం రెండేళ్లు అయినప్పటికీ,వి.ఎస్.యూ లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ స్థాయి సెమినార్ నందు పాల్గొనేందుకు తమకు సువర్ణావకాశం కల్పించిన వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు, తమకు మార్గదర్శకత్వం చేసిన ఆక్వా కల్చర్ విభాగం సహాయ అధ్యాపకులు డాక్టర్ బి సురేష్, డాక్టర్ అశ్వర్థ నారాయణ తదితరులకు విద్యార్థినీ విద్యార్థులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ సెమినార్ నందు పాల్గొన్న విద్యార్థులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ప్రత్యేక అభినందనలు తెలిపిన అనంతరం ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతం



**కందుకూరు పెన్ పవర్, మార్చి28**

కూటమి ప్రభుత్వం లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విడుదలైన నిధులతో స్థానిక శాసనసభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఇంటూరి నాగేశ్వరరావు నేత్రుత్వం లో ఏరియా ఆసుపత్రి లో జరుగుతున్న అభివృద్ధి పనులను, రోగులకు అందుతున్న సేవలను అధికారుల ద్వారా తెలుకొని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మువ్వల భూషయ్య గడ్డం మాలకొండయ్య శిఘా తిరుపాలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఈద్గా లో పరిశుభ్రత పనులను పర్యవేక్షించిన టిడిపి ముస్లిం శ్రేణులు



**పామూరు, పెన్ పవర్,మార్చి 28.**

పామూరు పట్టణంలోని ఈద్గాలో శుక్రవారం పరిశుభ్రత పనులను పామూరు టిడిపి ముస్లిం శ్రేణులు పర్యవేక్షించారు. పవిత్రమైన రంజాన్ నవాజ్ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నిష్టతో జరుపుకునేందుకు ఈద్గా ను పరిశుభ్రం చేసి, నమాజ్ కు విచ్చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం శుభ్రత తో కూడిన మ్యాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని షేక్ గౌస్ బాషా, సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, అష్రఫ్ చిన హాజీ మలన్, ఫత్తు మస్తాన్, హాజీ గౌస్, జిలాని భాష, ఆర్ ఆర్ రఫీ, రహిమాన్, సుబహాని, అస్లీమ్ తదితర టిడిపి ముస్లిం శ్రేణులు పేర్కొన్నారు.

# ఈ కేవైసీ చేసుకునే గడువు ఏప్రిల్ నెల ఆఖరి వరకు పొడిగింపు

**ఈనెల 31వ తేదీలోగా ఈకే వైసి చేయించుకోవాలని లేనియెడల రేషన్ నిలిపివేస్తామని ఇటీవల ప్రకటించిన అధికారులు.**

**తాజాగా ఈ కేవైసీ గడువును ప్రభుత్వం ఏప్రిల్ నెల వరకు పొడిగించినట్లుగా మండల టిడిపి అధ్యక్షులు బొనేని ప్రకటన.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 28**

రేషన్ షాపుల ద్వారా రేషన్ పొందుతున్న వినియోగదారులు చేయించుకోవలసిన ఈ కేవైసీ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల వరకు పొడిగించిందని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ వినియోగదారులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని, అయితే ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకోని వినియోగదారులు ఈ నెలాఖరులోగా వీఆర్వోలు, డీలర్ల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని లేని ఎడల ఏప్రిల్ 1వ తేదీ నుంచి చేయించుకోని వినియోగదారులకు రేషన్ నిలిచిపోతుందని ఇటీవల కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి ప్రకటించారు. అయితే దూర ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులు, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఈ కేవైసీ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ నెలాఖరు వరకు పొడిగించినట్లుగా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కావున ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకోని వినియోగదారులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులందరూ కూడా ఈ కేవైసీ చేయించుకోవాలని, చిన్నారులకు బయోమెట్రిక్ పడనీయడల ఆధార్ సెంటర్లోకి వెళ్లి అప్డేట్ చేయించు కొని డీలర్ వద్దకు వెళ్లి డీలర్ లాగిన్ లో ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. అలాగే గ్రామాలలో అందుబాటులో లేని వినియోగదారులు,



విద్యార్థులు కూడా తమ గ్రామాలకు వచ్చి ఏప్రిల్ నెలాఖరులోగా ఈ కేవైసీ చేయించుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ కోరారు.

# రైలక్రిందపడి యువకుని మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 28**

రాచర్ల మండలం గుడి మెట్ట రైల్వే గేటు సమీపంలో రైలు క క్రింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం నాడు చోటు చేసుకుంది. మొండెం రైల్ పట్టాల మధ్య పడగా తల అల్ల అంతదూరంలో పడి హృదయవిధారకంగా ఉంది . రాచర్ల మండలం చోళవీడు గ్రామానికి చెందిన మాగులూరి ప్రసంగిగా గుర్తించారు . భార్య ఉంది. కుటుంబం కలహాలే ఆత్మహత్య కు కారణమని తెలుస్తోంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేజీబీవీలో 6వ తరగతి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**లింగసముద్రం పెన్ పవర్, మార్చి 28:**

మండల పరిధిలోనే ఉన్న కేజీబీవీ పాఠశాలలో నందు అరవ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఆరో తరగతి 40 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరం చదివేందుకు 40 సీట్లు ద్వితీయ సంవత్సరం 12 దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఆర్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సూర్య సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ను ప్రారంబించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ..





**పెన్ పవర్ బ్యూరోబాపట్ల మార్చి 28:**
బాపట్ల జి బి సి రోడ్డు ఇన్కమ్ టాక్స్ ఆఫీస్ వద్ద రాజు నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ఎనర్జీ సొల్యూషన్స్ ను శుక్రవారం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, తో కలసి బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ ప్రారంబించరు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుత్సూ భావితరాల కోసం విద్యుత్ ను ఆదా చేయాలనే మహా సంకల్పంతో అలాగే మనం ఎలక్ట్రిక్ వస్తువులను వాడుకున్న ఎలాంటి విద్యుత్ చార్జీలు లేకుండా మన అకౌంట్ లోకి అదనంగా డబ్బులను వస్తాయని పి యం సూర్య ఘర్ సోలార్ యోజన పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని ఆయన అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఆదా చేయడానికి సోలార్ పథకాన్ని ప్రోత్సహిస్తున్నాయని అలాగే ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రతినెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు కేంద్రం ఇటీవల బడ్జెట్ లో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే, రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ నుంచి రాయితీతో కూడిన బ్యాంకు రుణాలు పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు పదివేల కలెక్షన్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓసి బిసి ప్రజలకు సబ్సిడీ ఉంటుందని బ్యాంకు లోన్లు కూడా అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోలార్ కేటగిరీలో ఒక యూనిట్ రెండు యూనిట్లు మూడు యూనిట్లు, ఇలా కేటగిరీని బట్టి ఉన్నాయని, ఒక యూనిట్ కి 80000 చొప్పున ఉంటుందని అందులో 30 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని, అలాగే రెండు యూనిట్లు తీసుకున్న వారికి 60000 సబ్సిడీ, మూడు యూనిట్లు తీసుకున్న వారికి 78000 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని అలాగే 3 యూనిట్లు తీసుకున్న వారికి ప్రతి నెల 4000 రూపాయల వరకు వారి బ్యాంకు అకౌంట్లో జమవుతాయని ఎమ్మెల్యే అన్నారు.. ప్రజలందరూ సూర్య ఘర్ సోలార్ కలెక్షన్లను బిగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎస్ ఈ, జి ఆంజనేయులు, డి.ఈ జి భాస్కరరావు, ఏడి శ్రీనివాసరావు, పట్టణ ఏఈ సాయి శ్రీనివాస్, రూరల్ ఏఈ కె శ్రీనివాసరావు, లైన్మెన్లు టిడిపి నాయకులు ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన ఫౌండేషన్ ద్వారా రంజాన్ తోఫా పంపిణీ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 28:**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వేగేశన ఫౌండేషన్ ద్వారా శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉదేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి సౌభ్రాత్వం..అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తుంది అని అన్నారు. మా వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు,ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు,మసీదు ల అభివృద్ధి కి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,పిట్టలవాని పాలెం మండల అద్యక్షులు అఫ్జల్ ,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్ ,కాలేషా గారు మరియు తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు పరిశీలించిన - జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు...!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 28**
ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ లో ఆదివారం జరిగే ఉగాది సంబరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లను కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డీ.కే బాలాజీ ఐఏఎస్,జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఐఏఎస్ లతో కలిసి జిల్లా ఎస్పి శ్రీ ఆర్. గంగాధర రావు, ఐపీఎస్, పరిశీలించారు.

## శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

**పెడన, పెన్ పవర్, మార్చి 28**
దైవజనులు ప్రవీణ్ పగడాల మృతికి సంతాప సూచకంగా ఈనెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు పెడన నియోజకవర్గం దైవ సేవకుల సమైక్య ఆధ్వర్యంలో పెడన మార్కెట్ యార్డ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరుగు క్యాండిల్ ర్యాలీని జయప్రదం చేయాలని క్రైస్తవ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు పాస్టర్ ఉజ్జీవం గారి చర్చి ఆవరణలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రి నందు అనుమానాస్పద స్థితిలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణానికి సంతాపంగా,అలాగే సమగ్ర విచారణచేయాలని,అనుమానాలను నివృతి చెయాలని కోరుతూ పెడన నియోజక వర్గం నందు ఉన్న క్రైస్తవ సోదరులు తో కలసి ఆదివారం సాయంత్రం జరుగు శాంతి ర్యాలీ కి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు నాగిశెట్టి. డానియల్, పష్టం.సాల్మన్ రాజ్, సిహెచ్ శామ్యూల్ ప్రామిస్ , జాన్ పీటర్,బట్టు శ్యామ్ ప్రసాద్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.





## శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 28**
ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్లలో ఘనంగా పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకలు శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద కొనియాడారు. కళాశాలలో శుక్రవారం నాడు పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పుట్టపర్తి నారాయణాచార్యులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. వినోద గారు మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు అనేక భాషల్లో పండితులు. అతను విద్వాన్ పరీక్షలు వ్రాసేటప్పుడు తాను చిన్నతనంలో వ్రాసిన "పెనుగొండ లక్ష్మి" అనే కావ్యాన్నే చదివి పరీక్ష వ్రాయవలసి రావడం ఒక కమనీయ ఘట్టం. చమత్కారమేమిటంటే ఆ పరీక్షలో అతను ఉత్తీర్ణుడు కాలేక పోయాడు, దానికి కారణం రెండు మార్కుల ప్రశ్నను ముందుగా మొదలు పెట్టి ఆ ఒక్క సమాధానమే 40 పేజీలు వ్రాస్తూ ఉండిపోవడంతో సమయం అయిపోవడం. తెలుగులో అతను వ్రాసిన "శివతాండవం" అతనుకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టింది. హృషీకేశ్ లో అతను పాండిత్యాన్ని పరీక్షించిన శివానంద సరస్వతి అతనుకు సరస్వతీపుత్ర బిరుదు నిచ్చారు. భారత ప్రభుత్వం అతనుకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చింది. నారాయణాచార్యులు అహంభావిగా కనిపించే ఆత్మాభిమాని అని, ఆత్మాభిమానం గురించి విద్యార్థిని విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యులు గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కళాశాల ఓ ఎస్ ఎ ఇన్చార్జి డాక్టర్ బ్లెస్సి సాగర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, శ్రీమతి వై అరుణ కుమార్శ్మి టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ సునీత, డాక్టర్ దిలీప్ సేన్, నూకరత్నం, లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా - శక్తి యాప్‌ను రూపొందించింది.

*ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి..!*

*ప్లే స్టోర్‌లో ప్రతీ మహిళ, చిన్నారులు శక్తి యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోండి.*

*గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసింది.*

*తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్.*



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 28:**
మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ పరిధిలోగల ఆదిత్య డిగ్రీ కాలేజ్ లోని మహిళ విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించి, మహిళా విద్యార్థులకు శక్తి యాప్ ను 45వ డివిజన్ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి, వై .మాధవి మహిళా విద్యార్థులతో వారి మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు. ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా, మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ అని తెలిపారు. హోం మంత్రి పదవిని ఒక మహిళకు ఇవ్వడంలో చంద్రబాబు మహిళా పక్షపాతి అని చెప్పకనే చెబుతుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళలు ఏ విధంగా అవమానించబడ్డారో, ఎన్ని విధాలుగా మహిళలపై దాడులు జరిగాయి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చూస్తారని ఫణి కుమార్ తెలిపారు.శక్తి యాప్ ఉంటే ఒక్క బటన్ దూరంలోనే పోలీసులు మహిళా పోలీసులు మీ రక్షణ కోసం వచ్చేస్తారు కావున ప్రతి ఒక్క మహిళ వారి మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని మీకు మీరే రక్షణగా ఉండాలి అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ సచివాలయ అడ్మిన్, షేక్ అల్లా బక్షు, ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, వి వి ఎల్ నరసింహారావు, శక్తి టీం తదితర ఆదిత్య డిగ్రీ కాలేజ్ మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో మైనారిటీలపై దాడులు..

**దారుణాలు, కూటమిప్రభుత్వంలో స్వేచ్ఛ, సంతోషం, సంతృప్తి : మాజీమంత్రి ప్రత్తిపాటి**

**జగన్ ప్రభుత్వంలో వైసీపీనేతలు వక్ఫ్ భూముల్ని, శ్మశానాల్ని అన్యాక్రాంతం చేశారు : ప్రత్తిపాటి.**

**ముస్లిం మైనారిటీల సంక్షేమం, సంతోషం, ఆర్థికస్థిరత్వాలే చంద్రబాబుకు ముఖ్యం : పుల్లారావు**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 28 :**
చిలకలూరిపేట : గత ప్రభుత్వం మైనారిటీలను చిన్నచూపు చూసిందని, ఎన్నో కుటుంబాలను అకారణంగా పొట్టనపెట్టుకుందని, కూటమిప్రభుత్వం వచ్చాక ముస్లిం మైనారిటీలు రెట్టింపు స్వేచ్ఛాసంతోషంలో ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పల్నాడుజిల్లా కేంద్రం నరసరావుపేట టౌన్ హాల్లో శుక్రవారం రాత్రి జరిగిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచికచర్ల శ్రీనివాసరావు, ఎంఎల్ఏ చదలవాడ అరవింద్ బాబు, మరియు టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ నేతలతో కలిసి పాల్గొన్న ప్రత్తిపాటి, ముస్లిం సోదరులతో కలిసి నమాజు చేసి, మతపెద్దల ప్రత్యేక ప్రార్థనలు పొందారు.. అనంతరం ఇఫ్తార్ విందు స్వీకరించి ముస్లిం సోదర, సోదరీమణులకు ముందస్లు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వంలో మైనారిటీలను ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో వారిపై జరిగిన దాడులు, దారుణాలు నేటికీ మైనారిటీల మనసుల నుంచి చెరిగిపోలేదన్నారు. జగన్ అండతో వైసీపీ నాయకులు వక్ఫ్ భూముల్ని ఆక్రమించి, సొంతానికి వాడుకోవడం, అమ్మేయడం చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్న మాజీమంత్రి, గతంలో చంద్రబాబు రంజాన్ తోఫా అందించి పేదముస్లిం కుటుంబాల్లో పండుగ సంతోషం నింపారన్నారు. ముస్లిం యువతులకు దుల్హన్, యువతకు దుకాన్-మకాన్, మసీదుల నిర్మాణం, మరమ్మతులకు నిధులు, మౌజమ్-ఇమామ్ లకు వేతనాలు, ఖబరిస్తాన్ లు బాగు చేయించడం వంటివి చేసింది చంద్రబాబేననే విషయాన్ని మైనారిటీలు గుర్తించాలన్నారు. ముస్లింలు ఎప్పటికీ తెలుగుదేశానికి ఆత్మీయులేనని, వారి సంక్షేమం, సంతోషం, ఆర్థికస్థిరత్వాలే చంద్రబాబుకు ముఖ్యమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు పాల్గొన్నారు.

# 10 పరీక్షా కేంద్రంలో అధికారిని కాటు వేసిన పాము

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 28**


చిలకలూరిపేట : టెన్త్ పరీక్షా కేంద్రంలో పాము కాటేసిన ఘటన చిలకలూరిపేట పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని వేద స్కూల్లో 10%శినీ% పరీక్షలకు చీఫ్ సూపరింటిండెంట్ గా విజిట్ కు వెళ్లిన కరీముల్లాను పాము కాటు వేసింది. వెంటనే ఉపాధ్యా యులు, స్థానికులు కరీముల్లాను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం కరిముల్లా ఆరోగ్యం పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# పెన్ పవర్ పత్రిక కథనానికి స్పందన

## పెడనలో ఎస్సీ కమిషన్ పర్యటన...!








పెన్ పవర్

అంబేద్కర్ వారసులపై పెడన ఎస్సై ఓవర్ యాక్షన్ - ఎస్సీ సంఘాల ఆగ్రహం

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 23:

పెడన పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లిన ఎస్సీ నాయకులను స్థానిక ఎస్సై సత్యనారాయణ అడ్డుకున్న ఘటన ఉద్రిక్తతలకు దారి తీసింది. ఎస్సై ఎందుకు అడ్డుకున్నారనే విషయంపై ఎస్సీ సంఘాలు మండిపడుతున్నాయి. “రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేయడానికి ఎవరినైనా అనుమతి అడగాలా? ప్రభుత్వ అనుమతి అవసరమా? లేక దళిత వ్యతిరేకంగా ...రిస్తున్న ఎస్సై అనుమతి తీసుకోవాలా?” అంటూ ఎస్సీ నాయకులు ... ఈ ఘటనపై అధికారుల సమగ్ర విచారణ జరిపి, బాధ్యత ...అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ సంఘాలు డిమాండ్ ...లో ఈ ఘటనపై దళిత సంఘాలు, రాజకీయ నాయకులు ...చేస్తూ, సంబంధిత అధికారుల వివరణ కోరుతున్నారు.

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 28 :**

పెడన ప్రాంతంలో ఎస్సీలపై వివక్షను ప్రస్తావించిన పెన్ పవర్ పత్రిక కథనానికి తగిన స్పందన లభించింది. ఈ నేపథ్యంలో ఎస్సీ కమిషన్ సభ్యురాలు మల్లేశ్వరి శుక్రవారం పెడన పట్టణంలోని ఆరో వార్డును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

స్థానిక ఎస్సీల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆమె, వివక్షకు గురవుతున్న అంశాలపై బాధితుల నుంచి వివరాలు సేకరించారు. పెడన పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయంపై ప్రత్యేక నివేదిక రూపొందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

“పెన్ పవర్ పత్రికలో వచ్చిన కథనానికి స్పందన లభించడం దళితుల్లో హర్షం నింపింది. తమ సమస్యలను మీడియా వెలుగులోకి తెచ్చినందుకు “పెన్ పవర్ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు

అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక దళితులు అన్యాయానికి గురవుతుండగా, ఈ కథనం ద్వారా సమస్యపై ప్రభుత్వ సంస్థల దృష్టి పడిందని వారు అభిప్రాయపడ్డారు.

ఈ పర్యటనలో ఎస్సీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. పెన్ పవర్ పత్రిక వాస్తవాలను వెలికితీసి, సామాజిక న్యాయానికి అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలను అధికార యంత్రాంగానికి చేరవేయడంలో మరోసారి ప్రాముఖ్యత చాటుకుంది.

మరిన్ని వివరాలు పెన్ పవర్ సంచకలో..


పెన్ పవర్

పెడన ఎస్సైపై ఎస్సీ సంఘాల తీవ్ర ఆగ్రహం

దళితులపై వివక్ష కొనసాగుతోందా?

పెడన పట్టణంలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు ఎప్పటికప్పుడు వివక్షకు గురవుతుండడం కలకలం రేపుతోంది.

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 23:

ఈ నేపథ్యంలో పెడన ఎస్సై సత్యనారాయణ తీరుపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఆయన చార్జ్ తీసుకున్నప్పటి నుండి దళితులపై దాడులు పెరిగాయని, పైగా దాడి చేసిన వారికే అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు - ఎస్సై తీరుపై పెరుగుతున్న విమర్శలు.

1.చెన్నూరు వినాయక చవితి ఘటన

వినాయక చవితి ఊరేగింపులో అంబేద్కర్ పాటను ప్లే చేశారనే కారణంగా అగ్రవర్ణాలకు చెందిన కొందరు ఎస్సీ వర్గానికి చెందిన యువకులపై విచక్షణారహితంగా దాడి చేశారు. అయితే, ఈ ఘటనలో బాధితులపైనే అదనపు ఒత్తిడి తెచ్చేలా పోలీసులు వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి.

2.తూర్పు తెలుగు పాలెం సంక్రాంతి ఘటన

సంక్రాంతి పండుగ రోజు అదే అగ్రవర్ణానికి చెందిన కొందరు దళిత యువకులను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఇంట్లో నుంచి ఈడ్చుకుంటూ వచ్చి దాడి చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ, ఎస్సై తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు అనుమతి?

ఇటీవల పెడన పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లిన ఎస్సీ నాయకులను ఎస్సై సత్యనారాయణ అడ్డుకోవడం తీవ్ర దుమారాన్ని రేపింది. దీనిపై ఎస్సీ సంఘాలు మండిపడుతున్నాయి. “రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నివాళులు అర్పించేందుకు ఎవరి అనుమతి తీసుకోవాలి? ఇది ప్రభుత్వ అనుమతి కావాలా? లేక దళిత వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న ఎస్సై అనుమతులు తీసుకోవాలా?” అంటూ ప్రశ్నిస్తున్నాయి.

ఎస్సైపై ఉన్నతాధికారుల విచారణ ఎందుకు లేదు?

దళితులపై దాడులు జరిగిన ప్రతిసారి బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా, నిందితులకు అండగా ఉండడమే కాకుండా ఈ అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టకపోవడం గమనార్హం. “ఎస్సై పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా విచారణ జరగకపోవడం ఏమిటి? పోలీసు వ్యవస్థలోనే వివక్ష కొనసాగుతుందా?” అంటూ ఎస్సీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

దళిత సంఘాల డిమాండ్లు

1. పెడన ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. దళితులపై జరిపిన దాడుల కేసులను తిరిగి పరిశీలించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
3. దళితులకు రక్షణ కల్పించేలా పోలీసు వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలి.

ఈ అంశంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అయితే, పెడనలో పోలీసుల వైఖరి మారకపోతే ఈ నిరసనలు మరింత ఉధృతం కానున్నాయి.

epaperpenpower.in
24 Mar 2025 - Page 5




## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ తుషార్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 28:**

విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసినారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు లను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కరాగర శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్య లను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసిఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లు లను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెల లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు అందజేసినారు.

## ట్రూ అప్, సర్దుబాటు చార్జీల రద్దు చేయాలని

# సిపిఎమ్ ఆధ్వర్యంలో చీరాల డి.ఇ ఆఫీస్ వద్ద నిరసన



**చీరాల, పెన్ పవర్, మార్చ్ 28**

ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీల రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని, సెకీ వప్పందాలు రద్దు చేయాలని, టైం ఆఫ్ డే విధానం రద్దు చేయాలని కోరుతూ సీపిఎం చీరాల ప్రాంతీయ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎలక్ట్రిసిటీ డీ. ఇ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్. బాబురావు మాట్లాడుతూ జగన్ సర్కారు పోయి బాబు సర్కారు వచ్చినా కూడా ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గటం లేదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతోటి ప్రజలపై 3700 కోట్లు భారాన్ని మోపితే, నాడు ప్రతిపక్షం లో ఉండి వ్యతిరేకించిన టిడిపి కూటమి నేడు అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే 15484 కోట్లు భారాన్ని ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతోటి ప్రజలపై మోపారు అని అన్నారు. అంతేకాకుండా నాడు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టడం అండగా ఉంటాం అన్న టిడిపి నేడు మీరు స్మార్ట్ మీటర్లు పెట్టండి ఎవరు అడ్డుకొంటారో చూస్తాం అన్నట్లుగా కంపెనీ తరుపున వకాల్తా తీసుకొని మరి వెంటుండి వేగంగా బిగిస్తున్నారని, ఈ స్మార్ట్ మీటర్లు భారాన్ని కూడా ప్రజలపై మోపనున్నారు అని అన్నారు. వీడితోపాటు వైసిపి ప్రభుత్వంలో చేసుకున్న లోపాయికారీ శకీ ఒప్పందాల ద్వారా లక్ష ఇరవై వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపనుంటే, ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా అమలు చేస్తామని అదాని కంపెనీకి భరోసా ఇవ్వటం అంటే రాష్ట్ర ప్రజలని నమ్మించి మోసగించడమే అన్నారు. నాటి వైసిపి ప్రభుత్వం అయినా నేడు కూటమి ప్రభుత్వమైన ప్రజలను కొల్లగొట్టి అదానిలాంటి కార్పొరేట్ కంపెనీలకు సేవ చేయడానికి పనిచేస్తున్నారని వీటిని బట్టి తేటతెలమవుతుందని అన్నారు. ఈ ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంరించుకోవాలని, సెకీ వప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గత వైసిపి ప్రభుత్వం లోగా ఈ ప్రభుత్వం కూడా ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ చీరాల నాయకులు ఎన్ బాబురావు తో పాటు ఎమ్. వసంతరావు ఎల్ జయరాజు, ఎం. సత్యమూర్తి, ఐ .వి. ప్రసాద్ కాలుష్య సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో మంచినీరు, మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 28 :**

చిలకలూరిపేట : చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణలో తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి, మజ్జిగ చలివేంద్రాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది ముందుకు రావడం నిజంగా మంచి విషయమని పుల్లారావు కొనియాడారు. సేవాగుణాన్ని చాటుకున్న కార్యాలయ సిబ్బందిని మాజీమంత్రి పేరుపేరునా అభినందించారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్ హుస్సేన్, ఆర్.ఐ రమీజా, సర్వేయర్ ప్రసాద్ ఇతర సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



